31-08-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - స్మృతితోపాటుగా చదువుపై కూడా పూర్తి శ్రద్ధను ఉంచాలి, స్మృతి ద్వారా పావనముగా అవుతారు మరియు చదువు ద్వారా విశ్వాధిపతులుగా అవుతారు"

ప్రశ్న:- స్కాలర్షిప్ ను తీసుకునేందుకు ఏ పురుషార్థము తప్పనిసరి?

జవాబు:- స్కాలర్షిప్ ను తీసుకోవాలంటే అన్ని విషయాల నుండి మమకారాన్ని తొలగించివేయండి. ధనము, పిల్లలు, ఇల్లు మొదలైనవేవీ గుర్తుకురాకూడదు. శివబాబాయే గుర్తుండాలి, పూర్తిగా స్వాహ్ అవ్వాలి, అప్పుడే ఉన్నత పదవి ప్రాప్తిస్తుంది. బుద్ధిలో ఈ నషా ఉండాలి - మేము ఎంత పెద్ద పరీక్షను పాస్ అవుతున్నాము, మాది ఎంత పెద్ద చదువు, మరియు చదివించేవారు స్వయంగా దుఃఖహర్త, సుఖకర్త అయిన తండ్రి, ఆ అతి ప్రియమైన తండ్రి మమ్మల్ని చదివిస్తున్నారు.

ఓం శాంతి. ఆత్మిక తండ్రి ఆత్మిక పిల్లలకు అర్థం చేయిస్తారు, చదివిస్తారు కావున పిల్లలకు ఎంతటి నషా ఉండాలి. చదివేది అయితే ఆత్మయే కదా. ఆత్మ సంస్కారాలను తీసుకువెళ్తుంది, శరీరమైతే బూడిద అయిపోతుంది. కావున తండ్రి కూర్చొని పిల్లలను చదివిస్తారు. మేము చదువుకుంటున్నాము, యోగాన్ని నేర్చుకుంటున్నాము అని ఆత్మలు భావిస్తారు. స్మృతిలో ఉన్నట్లయితే మీ పాపాలు అంతమైపోతాయి అని తండ్రి చెప్పారు. పతిత-పావనుడైతే ఒక్క తండ్రే. బ్రహ్మ, విష్ణు, శంకరులను పతిత-పావన అని అంటారా. లక్ష్మీ-నారాయణులను అంటారా? అనరు. పతిత-పావనుడు ఒక్కరే. మొత్తం ప్రపంచమంతటినీ పావనంగా తయారుచేసేవారు వారొక్కరే. వారు మీ తండ్రి. పిల్లలకు తెలుసు - అతి మధురమైన అనంతమైన తండ్రి వారే, వారినే భక్తి మార్గములో ఇలా తలచుకుంటూ వచ్చారు - బాబా, రండి, మీరు వచ్చి మా దుఃఖాలను హరించండి, సుఖాన్ని ఇవ్వండి. సృష్టి అయితే అదే కదా. ఈ చక్రములోకైతే అందరూ రావలసిందే. 84 జన్మల చక్రాన్ని కూడా తండ్రి అర్థం చేయించారు. ఆత్మయే సంస్కారాలను తీసుకువెళ్తుంది. ఈ మృత్యులోకము నుండి అమరలోకములోకి లేక నరకము నుండి స్వర్గములోకి వెళ్ళేందుకు మేము చదువుతున్నామని ఆత్మకు తెలుసు. తండ్రి పిల్లలైన మిమ్మల్ని మళ్ళీ విశ్వాధిపతులుగా తయారుచేయడానికి వస్తారు. మీరు ఎంత పెద్ద పరీక్షను పాస్ అవుతున్నారు. ఉన్నతోన్నతుడైన తండ్రి చదివిస్తున్నారు. ఏ సమయములోనైతే బాబా కూర్చొని చదివిస్తారో ఆ సమయములో నషా ఎక్కుతుంది. బాబా ఎంతో జోరుజోరుగా నషా ఎక్కిస్తారు. తండ్రి అమరలోకము కొరకు యోగ్యులుగా తయారుచేయడానికే వస్తారు. ఇక్కడ ఎవ్వరూ యోగ్యులుగా లేరు. యోగ్యులైన దేవతల ముందు మనం శిరస్సు వంచి నమస్కరిస్తూ వచ్చామని మీకు కూడా తెలుసు. ఇప్పుడు మళ్ళీ బాబా మనల్ని మొత్తం విశ్వానికి యజమానులుగా తయారుచేస్తారు. కావున ఆ నషా ఎక్కి ఉండాలి. ఇక్కడ నషా ఎక్కి మళ్ళీ బయటకు వెళ్ళడంతో ఆ నషాయే తగ్గిపోవడం కాదు. పిల్లలు అంటారు, బాబా, మేము మిమ్మల్ని మర్చిపోతున్నాము. మీరు పతిత ప్రపంచములోకి, పతిత శరీరములోకి వచ్చి మమ్మల్ని చదివిస్తారు, విశ్వాధిపతులుగా తయారుచేస్తారు. పిల్లలైన మీరు విశ్వ రాజ్యాధికారము అనే చాలా పెద్ద లాటరీని తీసుకుంటారు. కానీ మీరు గుప్తముగా ఉన్నారు. కావున ఇటువంటి ఉన్నతమైన చదువుపై చాలా బాగా శ్రద్ధ ఉంచాలి. కేవలం స్మృతియాత్రతో పని నడవదు, చదువు కూడా తప్పనిసరి. 84 జన్మల చక్రములో ఎలా తిరుగుతారు, అది కూడా బుద్ధిలో తిరగాలి.

బాబా ఎంతో జోరుగా నషా ఎక్కిస్తారని మీరు అర్థం చేసుకున్నారు. మీ అంత గొప్ప వ్యక్తులుగా ఇంకెవ్వరూ అవ్వలేరు. మీరు మనుష్యుల నుండి దేవతలుగా అవుతారు. మీరు తప్ప ఇంకెవరైనా విశ్వాధిపతులుగా అయ్యారా? విశ్వాధిపతులుగా అవ్వాలని క్రిస్టియన్లు ప్రయత్నించారు, కానీ మీరు తప్ప ఇంకెవ్వరూ విశ్వాధిపతులుగా అవ్వడమనేది 'లా' లో లేదు. తయారుచేసేవారైన తండ్రే కావాలి, ఇంకెవ్వరికీ అంతటి శక్తి లేదు. పిల్లలైన మీకు చాలా మంచి బుద్ధి ఉండాలి. జ్ఞానామృత డోస్ ను ఎక్కిస్తూ ఉంటారు. మేము బాబాను ఎంతగానో స్మృతి చేస్తున్నాము అని కేవలం అక్కడే ఆగిపోకండి. స్మృతి ద్వారానే పావనముగా అవుతారు, కానీ పదవిని కూడా పొందాలి. పావనంగానైతే దెబ్బలు తిని అయినా అందరూ అవ్వవలసిందే. కానీ తండ్రి విశ్వాధిపతులుగా తయారుచేయడానికి వచ్చారు. వాస్తవానికి అందరూ శాంతిధామములోకి వెళ్తారు, మరి అక్కడకు వెళ్ళి అందరూ కేవలం కూర్చుండిపోతారా? అటువంటివారైతే ఎందుకూ పనికిరానట్లే. ఎవరైతే మళ్ళీ వచ్చి స్వర్గములో రాజ్యం చేస్తారో వారే పనికి వచ్చేవారు. మీరు ఇక్కడకు స్వర్గ రాజ్యాధికారాన్ని తీసుకునేందుకే వచ్చారు. మీకు ఒకప్పుడు రాజ్యాధికారము ఉండేది, మళ్ళీ దానిని

మాయ లాగేసుకుంది. ఇప్పుడు మళ్ళీ మాయా రావణునిపై విజయాన్ని పొందాలి. విశ్వాధిపతులుగా మీరే అవ్వాలి. ఇప్పుడు మీ చేత రావణునిపై విజయాన్ని ప్రాప్తింపజేస్తారు ఎందుకంటే మీరు రావణ రాజ్యంలో వికారులుగా అయిపోయారు. అందుకే మనుష్యులను కోతులతో పోల్చడం జరుగుతుంది. కోతులు చాలా వికారీగా ఉంటాయి. దేవతలైతే సంపూర్ణ నిర్వికారులు. ఈ దేవతలే 84 జన్మల తర్వాత పతితులుగా అయ్యారు. తండ్రి అంటారు, మీ చేతిలో ధనము, పిల్లలు, శరీరము మొదలైనవేవైతే ఉన్నాయో వాటన్నింటి నుండి మమకారాన్ని తొలగించివేయాలి. షావుకార్లు అయితే ధనం వెనుక పడుతూ ఉంటారు. పిడికిలిలో డబ్బులు ఉన్నాయి, వాటిని వదలరు. రావణుడి జైలులో పడి ఉంటారు. అన్ని వస్తువుల నుండి మమకారాన్ని తొలగించి కోతి నుండి దేవతగా అయ్యేవారు కోట్లాదిమందిలో ఏ ఒక్కరో వెలువడుతారు. షావుకార్లు, గొప-గొప్ప లక్షాధికారులు ఎవరైతే ఉన్నారో, వారు తమ పిడికిలిలో డబ్బు పట్టుకొని ఉన్నారు, వాటి వెనుకే వారి ప్రాణాలున్నాయి. రోజంతా మహళ్ళు, పిల్లలు మొదలైనవే గుర్తుకువస్తూ ఉంటాయి. వాటి స్మృతిలోనే చనిపోతారు. తండ్రి అంటారు, చివరిలో ఇంకే వస్తువూ గుర్తుకు రాకూడదు. కేవలం నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే జన్మ-జన్మాంతరాల పాపాలు అంతమైపోతాయి. షావుకార్ల డబ్బు అంతా మట్టిలో కలిసిపోనున్నది ఎందుకంటే అదంతా పాపపు డబ్బు కదా. అది ఎందుకూ పనికిరాదు. తండ్రి అంటారు, నేను పేదల పాలిటి పెన్నిధిని, పేదవారిని షావుకార్లుగా, షావుకార్లను పేదవారిగా చేస్తాను. ఈ ప్రపంచము మారవలసి ఉంటుంది కదా. ఎంతగా ధనం యొక్క నషా ఉంటుంది - మాకు ఇంత ధన-సంపదలు ఉన్నాయి, ఏరోప్లేన్లు ఉన్నాయి, మోటార్లు ఉన్నాయి, మహళ్ళు ఉన్నాయి...! ఆ తర్వాత తండ్రిని స్మృతి చేయాలని ఎంత కష్టపడినా కానీ స్మృతి నిలవదు. 'లా' అలా లేదు. కోట్లాదిమందిలో ఏ ఒక్కరో వెలువడుతారు. మిగిలినవారంతా డబ్బునే తలచుకుంటూ ఉంటారు. తండ్రి అంటారు, దేహ సహితంగా మీరు ఏదైతే చూస్తున్నారో వాటన్నింటినీ మర్చిపోండి, ఇందులోనే చిక్కుకుపోయి ఉన్నట్లయితే ఉన్నత పదవిని పొందలేరు. తండ్రి పురుషార్థాన్ని అయితే చేయిస్తారు కదా. మీరు ఇక్కడకు నరుని నుండి నారాయణునిగా అయ్యేందుకే వచ్చారు కావున ఇందులో యోగము కూడా పూర్తిగా కావాలి. ఒక్క శివబాబా తప్ప ఏ వస్తువు, ధనము, పిల్లలు మొదలైనవేవీ గుర్తుకురాకూడదు, అప్పుడే మీరు ఉన్నతోన్నతమైన స్కాలర్షిప్ ను తీసుకోగలుగుతారు, ఉన్నతమైన ప్రైజ్ ను పొందగలుగుతారు. వారైతే విశ్వములో శాంతి ఏర్పడేందుకు సలహా ఇస్తారు కావున దానితో వారికి పైస అంత విలువ చేసే మెడల్ లభిస్తుంది. వారు అందులోనే సంతోషపడిపోతారు. ఇప్పుడు మీకు ఏం ప్రైజ్ లభిస్తుంది? మీరు విశ్వాధిపతులుగా అవుతారు. మేము 5-6 గంటలు స్మృతిలో ఉంటున్నాము కావున మేము ఇక లక్ష్మీ-నారాయణుల్లా అయిపోతాము అని కాదు, అలా కాదు, ఇందులో ఎంతో కష్టపడాలి. ఒక్క శివబాబాయే గుర్తుండాలి, చివరిలో ఇంకేమీ గుర్తుకు రాకూడదు. మీరు చాలా, చాలా గొప్ప దేవతల్లా అవుతున్నారు.

తండ్రి అర్థం చేయించారు - మీరే పూజ్యులుగా ఉండేవారు, మళ్ళీ మాయ పూజారులుగా, పతితులుగా చేసేసింది. మనుష్యులు మిమ్మల్ని ఇలా అడుగుతారు - మీరు బ్రహ్మను దేవతగా భావిస్తున్నారా లేక భగవంతునిగా భావిస్తున్నారా? మీరు ఇలా చెప్పండి - మేము బ్రహ్మను భగవంతుడు అని అనడం లేదు, మీరు వచ్చి అర్థం చేసుకోండి. మీ వద్ద చాలా మంచి-మంచి చిత్రాలు ఉన్నాయి. త్రిమూర్తి, సృష్టి చక్రము మరియు వృక్షము యొక్క చిత్రాలు అన్నింటికన్నా నంబర్ వన్ అయినవి. ప్రారంభములో ఈ రెండు చిత్రాలే ఉండేవి, ఇవే మీకు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. లక్ష్మీ-నారాయణుల చిత్రాన్ని మీరు విదేశాలకు తీసుకువెళ్తే దాని ద్వారా ఎవరూ జ్ఞానాన్ని అర్థం చేసుకోలేరు. అన్నింటికంటే ముఖ్యమైన చిత్రాలు - త్రిమూర్తి, సృష్టిచక్రము మరియు వృక్షము. ఇందులో ఎవరెవరు ఎప్పుడెప్పుడు వస్తారు, ఆది సనాతన దేవీ-దేవతా ధర్మం ఎప్పుడు అంతమవుతుంది, మళ్ళీ ఏక ధర్మ స్థాపనను ఎవరు చేస్తారు? అన్నది చూపించడం జరిగింది. ఇతర ధర్మాలన్నీ అంతమైపోతాయి. అందరికన్నా పైన శివబాబా ఉన్నారు, ఆ తర్వాత బ్రహ్మ నుండి విష్ణువు, విష్ణువు నుండి బ్రహ్మ. ఈ వివరణ ఉంది కదా. దీని కోసమే చిత్రాలను తయారుచేసారు, ఇకపోతే సూక్ష్మవతనము కేవలం సాక్షాత్కారాల కోసమే ఉంటుంది. తండ్రి రచయిత, మొదట సూక్ష్మవతనము యొక్క రచయిత, ఆ తర్వాత స్థూలవతనము యొక్క రచయిత. బ్రహ్మ దేవత కాదు, విష్ణువు దేవత. అర్థం చేయించేందుకు మీకు సాక్షాత్కారం జరుగుతుంది. ప్రజాపిత బ్రహ్మ అయితే ఇక్కడ ఉన్నారు కదా. బ్రహ్మతోపాటు బ్రాహ్మణులు ఉన్నారు, వారే మళ్ళీ దేవతలుగా అవ్వనున్నారు. దేవతలైతే అలంకరింపబడి ఉంటారు, వీరిని ఫరిశ్తా అని అంటారు. ఫరిశ్తాగా అయి మళ్ళీ వచ్చి దేవతా పదవిని పొందుతారు. గర్భ మహలులో జన్మ తీసుకుంటారు. ప్రపంచం మారుతూ ఉంటుంది. ముున్ముందు మీరందరూ చూస్తూ ఉంటారు. చాలా దృఢముగా అయిపోతారు. ఇంకా కొద్ది సమయం మాత్రమే మిగిలి ఉంది. మీరు నరుని నుండి నారాయణునిగా అయ్యేందుకు వచ్చారు. ఫెయిల్ అయిపోతే ప్రజలుగా అయిపోతారు. సన్యాసులు మొదలైనవారు ఈ విషయాలను అర్థం

చేయించలేరు. రాముని రాజ్యములో ప్రజలు కూడా షావుకారులే మరియు ఆ నగరములో అందరూ దాతలే కాబట్టి ధర్మానికి సదా ఉపకారము జరుగుతుంది అని గానం చేస్తారు. కావున అక్కడ ఇటువంటి అధర్మ విషయాలు ఎలా ఉండగలవు! ఇవన్నీ భక్తి మార్గపు విషయాలు. అందుకే అసత్యమైన మాయ, అసత్యమైన శరీరము... అన్న గాయనము ఉంది. మాయ అని పంచ వికారాలనే అంటారు, అంతేకానీ ధనాన్ని కాదు. ధనాన్ని సంపద అని అనడం జరుగుతుంది. మనుష్యులకు మాయ అని దేనినంటారో కూడా తెలియదు. ఈ తండ్రి మధురాతి మధురమైన పిల్లలకు అర్థం చేయిస్తారు.

తండ్రి అంటారు, పరమ ఆత్మనైన నేను మిమ్మల్ని నా కంటే కూడా ఉన్నతముగా, విశ్వాధిపతులుగా తయారుచేస్తాను. మీరు చదువుతున్నారు. ఇది ఎంతటి ఉన్నతమైన చదువు. మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేయడానికి భగవంతునికి ఎంతో సమయం పట్టదు. దేవతలు సత్యయుగములో ఉంటారు, మనుష్యులు కలియుగములో ఉంటారు. మీరు ఇప్పుడు సంగమములో కూర్చొని మనుష్యుల నుండి దేవతలుగా అవుతున్నారు. తండ్రి ఎంత సహజముగా తెలియజేస్తారు. పవిత్రముగా తప్పకుండా అవ్వాలి, అలాగే ప్రజలను కూడా ఎంతోమందిని తయారుచేసుకోవాలి. కల్ప-కల్పమూ మీరు సత్యయుగములో ఉన్నంతమంది ప్రజలను తయారుచేస్తారు. సత్యయుగము ఒకప్పుడు ఉండేది, ఇప్పుడు లేదు, మళ్ళీ అది తయారవుతుంది. ఈ లక్ష్మీ-నారాయణులు విశ్వాధిపతులుగా ఉంటారు. చిత్రాలైతే ఉన్నాయి కదా. తండ్రి అంటారు, ఈ జ్ఞానాన్ని మీకు ఇప్పుడే ఇస్తాను, ఇది మళ్ళీ కనుమరుగైపోతుంది, మళ్ళీ ద్వాపరము నుండి భక్తి ప్రారంభమవుతుంది, రావణరాజ్యం వచ్చేస్తుంది. సృష్టి చక్రము ఎలా తిరుగుతుంది అనేది మీరు విదేశాల్లో కూడా అర్థం చేయించవచ్చు. లక్ష్మీ-నారాయణుల చిత్రముతో ఇతర ధర్మాలవారికి సంబంధం లేదు, కావుననే బాబా అంటారు, ఈ త్రిమూర్తి మరియు వృక్షము ముఖ్యమైన చిత్రాలు. ఇవి చాలా ఫస్ట్ క్లాస్ అయినవి. ఫలానా-ఫలానా ధర్మాలు ఎప్పుడెప్పుడు వస్తాయి, క్రైస్టు ఎప్పుడు వస్తారు అనే విషయాలను వృక్షము మరియు చక్రము ద్వారా అర్థం చేసుకుంటారు. ఆ ధర్మాలన్నీ సగభాగంలో ఉన్నాయి, మిగిలిన సగభాగంలో సూర్యవంశీ, చంద్రవంశీయులైన మీరు ఉంటారు. ఇది 5000 సంవత్సరాల ఆట. జ్ఞానము, భక్తి, వైరాగ్యము. జ్ఞానము పగలు, భక్తి రాత్రి. మళ్ళీ అనంతమైన వైరాగ్యము వస్తుంది. ఈ పాత ప్రపంచము అంతమైపోనున్నదని మీకు తెలుసు కావున దీనిని మర్చిపోవాలి. పతిత-పావనుడు ఎవరు, ఇది కూడా నిరూపించాలి. పతిత-పావనా సీతారాం అని రాత్రింబవళ్ళూ గానం చేస్తూ ఉంటారు. గాంధీ కూడా గీతను చదివేవారు, వారు కూడా - ఓ పతిత పావనా, సీతల రాముడా అని గానం చేసేవారు ఎందుకంటే సీతలైన మీరందరూ వధువులు కదా, ఆ తండ్రి వరుడు. వారు మళ్ళీ రఘుపతి రాఘవ రాజా రామ్ అని అంటారు. అతను త్రేతాయుగపు రాజు. మొత్తం విషయమంతటినీ తికమక చేసేసారు. అందరూ చప్పట్లు కొడుతూ, పాడుతూ ఉంటారు. ఇంతకుముందు నేను కూడా అలా పాడేవాడిని, ఒక సంవత్సరం ఖాదీ బట్టలు మొదలైనవి ధరించాను. తండ్రి అర్థం చేయిస్తున్నారు - ఇతను కూడా గాంధీకి ఫాలోవర్ గా అయ్యారు, ఇతనైతే అన్నీ అనుభవం చేసారు. ఫస్ట్ నుండి లాస్ట్ అయిపోయారు. ఇప్పుడు మళ్ళీ ఫస్ట్ అవుతారు. ఎక్కడంటే అక్కడ బ్రహ్మను పెట్టేసారు అని మీతో అంటారు. అరే, బ్రహ్మ అయితే వృక్షములో పైన నిలబడి ఉన్నారు కదా! ఇలా కూడా అర్థం చేయించాలి. ఎంత స్పష్టంగా ఉంది. ఇతను పతిత ప్రపంచపు అంతిమములో నిలబడ్డారు. శ్రీకృష్ణుడిని కూడా పైన చూపించారు. రెండు పిల్లులు కొట్లాడుకుంటాయి, వెన్నను మధ్యలో శ్రీకృష్ణుడు తినేస్తాడు. మాతలకు సాక్షాత్కారం జరుగుతుంది, అతని నోటిలో వెన్న ఉంది లేక చంద్రుడు ఉన్నాడు అని భావిస్తారు. వాస్తవానికి విశ్వ రాజ్యాధికారము నోట్లో ఉంది. రెండు పిల్లులు పరస్పరం కొట్లాడుకుంటాయి, వెన్న దేవతలైన మీకు లభిస్తుంది. ఇది విశ్వ రాజ్యాధికారము రూపీ వెన్న. బాంబులు మొదలైనవాటిని తయారుచేయడానికి కూడా ఎంతో అభివృద్ధి చేస్తున్నారు. మనుష్యులు వెంటనే మరణించేలా ఆ విధమైన వస్తువులను ఉపయోగిస్తారు. అలా ఆర్తనాదాలు చేస్తూ ఉండిపోవడమనేది జరగకూడదు. హిరోషిమాలో జరిగినదానికి ఇప్పటివరకూ ఇంకా రోగులుగా ఉన్నారు. కావున తండ్రి అర్థం చేయిస్తారు - మధురాతి మధురమైన పిల్లలూ, అర్ధకల్పం వరకూ మీరు సుఖముగా ఉంటారు, ఏ రకమైన యుద్ధాలు మొదలైనవాటి మాటే ఉండదు. ఇవన్నీ తర్వాత ప్రారంభమయ్యాయి. ఇవేవీ ఉండేవి కావు, అలాగే ఉండవు కూడా. చక్రము రిపీట్ అవుతూ ఉంటుంది కదా. తండ్రి అన్నీ బాగా అర్థం చేయిస్తారు. వాటిని పిల్లలు బాగా ధారణ చేయాలి మరియు ఈశ్వరీయ సేవలో నిమగ్నమైపోవాలి. ఇది ఛీ-ఛీ ప్రపంచము, దీనిని విషయ వైతరిణీ నది అని అంటారు. కావున పిల్లలకు తండ్రి కూర్చుని అర్థం చేయిస్తారు - తండ్రి మిమ్మల్ని ఎంతైతే ఉన్నతముగా భావిస్తున్నారో, మీరు స్వయాన్ని అంత ఉన్నతముగా భావించడం లేదు. పిల్లలైన మీకు చాలా నషా ఉండాలి ఎందుకంటే మీరు చాలా ఉన్నతమైన కులానికి చెందినవారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మీ బుద్ధిని బాగా తీర్చిదిద్దుకునేందుకు రోజూ జ్ఞానామృతము యొక్క డోస్ ను తీసుకోవాలి. స్మృతితోపాటుగా చదువుపై కూడా పూర్తి శ్రద్ధను తప్పకుండా ఉంచాలి ఎందుకంటే చదువు ద్వారానే ఉన్నత పదవి లభిస్తుంది.

2. మనం ఉన్నతోన్నతమైన కులానికి చెందినవారము, స్వయంగా భగవంతుడే మనల్ని చదివిస్తున్నారు, ఈ నషాలోనే ఉండాలి. జ్ఞానాన్ని ధారణ చేసి ఈశ్వరీయ సేవలో నిమగ్నమవ్వాలి.

వరదానము:- సంతుష్టత యొక్క విశేషత ద్వారా ప్రతి కఠినమైన పరీక్షలోనూ సఫలతను పొందే దృఢతా సంపన్న భవ
సంతుష్టత బ్రాహ్మణుల విశేష లక్షణము. ఏ పాత్ర అయితే లభించిందో, అందులో సంతుష్టంగా ఉండడమే ముందుకు వెళ్ళడము. ఏదైనా కిందా-మీదా అయినా లేక ఎవరైనా అవమానించినా కానీ దాత పిల్లలు ఎప్పుడూ ఏ విషయములోనూ అసంతుష్టులు అవ్వలేరు. వారు స్వయముతో కూడా సంతుష్టముగా ఉంటారు మరియు ఇతరులతో కూడా సంతుష్టముగా ఉంటారు. దీని కొరకు ఈ దృఢతా సంపన్నమైన సంకల్పము చెయ్యండి - ఎంతటి కఠినమైన పరీక్ష వచ్చినా కానీ నేను సంతుష్టముగా ఉండాల్సిందే. అప్పుడు సఫలతను పొందుతూ ఉంటారు.

స్లోగన్:- ఎవరి హృదయములోనైతే సదా సంతోషమనే సూర్యుడు ఉదయించి ఉంటాడో, వారే సంతోషముగా ఉంటారు.